క్లుప్తంగా

ధనలక్ష్మీపురంలో రక్తదాన శిబిరం



నెల్లూరు సిటీ: రూరల్ పరిధిలోని ధనలక్ష్మీపురంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. సొసైటీ సభ్యులు విజయ్‌భాస్కర్, పవన్‌కుమార్‌రెడ్డి, మస్తానయ్య, రవికుమార్, వినయ్, రాము, భాస్కర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని వెంకటేశ్వరపురంలో ఉన్న ఇమ్మానుయెల్ ప్రార్థనా మందిరంలో దివ్యాంగులకు ఆదివారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. దివ్యాంగుల ఐక్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు దివ్యాంగులకు బియ్యం, పుప్పుధాన్యాలు, నూనె, కూరగాయలను అందజేశారు. సంఘ జిల్లా అధ్యక్షుడు సనావుల్లా, జకావుల్లా, పాస్టర్ సురేష్, గుమ్మడి శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫ్రెండ్స్ వాకర్స్ ఆధ్వర్యంలో..



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో విధులు నిర్వహిస్తున్న 15 మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు నిత్యావసర సామగ్రిని ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కిలారి శ్రీనివాసులునాయుడు, కార్యదర్శి గువ్వల నారాయణరెడ్డి, కోశాధికారి మాగంటి ప్రసాద్, ఎలెక్ట్ గవర్నర్ నలుబోలు బలరామయ్యానాయుడు, షేక్.నసీర్ అహ్మద్, బి.రామ్మోహన్‌రెడ్డి, బి.చెంచయ్యానాయుడు, కొండూరు సుబ్బారావు పాల్గొన్నారు.

అర్చక బ్రాహ్మణ సంఘ సమావేశం



నెల్లూరు (బృందావనం): పొగతోటలోని ఆదిశంకర ధ్యాన మందిరంలో జిల్లా ఆదిశైవ అర్చక బ్రాహ్మణ సంఘ కార్యవర్గ సభ్యుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ సంఘ బలోపేతానికి, సమస్యల పరిష్కారానికి ఐక్యతగా సాగాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘ ప్రధాన కార్యదర్శి గుడ్లూరు ఫణికుమార్ శర్మ, ఉపాధ్యక్షుడు భార్గవసాయిశర్మ, కోశాధికారి ముదివర్తి రవికాంత్‌శర్మ, సభ్యుడు నూతలపాటి సుబ్బయ్యశాస్త్రి, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

కొనసాగిన నిరాహార దీక్ష

నెల్లూరు(బారకాసు): తనను అక్రమంగా బదిలీ చేశారంటూ కావలి మున్సిపాలిటీకి చెందిన సచివాలయ వెల్ఫేర్ సెక్రటరీ రావెళ్ల భాస్కర్ నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఐదో రోజు ఆదివారం కొనసాగింది. తనకు న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు



వైభవంగా సాగుతున్న నగరోత్సవం

నెల్లూరు(బృందావనం): మూలాపేటలోని శ్రీకృష్ణధర్మరాజ స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో 19వ రోజు ఆదివారం రాత్రి అగ్నిగుండ ప్రవేశం వైభవంగా నిర్వహించారు. తొలుత వైభవంగా ద్రౌపదీదేవి, శ్రీకృష్ణుడు, ధర్మరాజు, అర్జునుడు, భీమ, నకుల, సహదేవుళ్లను ప్రత్యేక పల్లకిసేవల్లో అగ్నిగుండం వద్దకు తీసుకొచ్చారు. తదుపరి భక్తులు అగ్నిగుండ ప్రవేశం చేశారు. అనంతరం నగరోత్సవం జరిపారు. ఉత్సవాన్ని వీక్షించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఈఓ. జానకి పర్యవేక్షించారు.





భారీగా తరలివచ్చిన భక్తులు

ఏపీ బ్రాహ్మణ సమాఖ్య కార్యవర్గ ఏర్పాటు



నెల్లూరు(బృందావనం): నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న డీఎస్సార్ కల్యాణ మండపంలో ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజుగారి వెంకటరామరాజు ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి జి.వాసుదేవరావు పర్యవేక్షణలో రాష్ట్ర అధ్యక్షుడిగా ఇసుకపల్లి కామేశ్వర ప్రసాద్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా గాలి శ్రీనివాసరావు(వినుకొండ), ప్రధాన కార్యదర్శిగా వేదం హరిప్రసాద్ (తిరుపతి), కోశాధికారిగా సోమేపల్లి ఉమామహేశ్వరరావు(వైఎస్సార్ కడప), ఉపాధ్యక్షుడిగా దండెంరాజు వెంకటహనుమంతరావు(మాచర్ల)లను ఎన్నుకున్నారు. అలాగే మహిళా విభాగం, యువజన విభాగం, అర్చక, పురోహిత విభాగాల అధ్యక్ష, కార్యదర్శులుగా ఆరుగురు కన్వీనర్లు, వంద మంది కార్యవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీటిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్, ప్రకాశం జిల్లా జడ్జి పీవీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు

- అసిస్టెంట్ ఫుడ్ కంట్రోల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు

నెల్లూరు(బారకాసు): హోటల్స్, రెస్టారెంట్ల యాజమాన్యం పరిశుభ్రత, పారిశుద్ధ్యం, భద్రత తదితర అంశాల్లో తప్పక నిబంధనలు పాటించాలని, లేకుంటే చర్యలు తప్పవని అసిస్టెంట్ ఫుడ్ కంట్రోల్ అధికారి వెంకటేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల పలు హోటల్స్‌లో ఆహార పదార్థాల్లో బల్లులు, బొద్దింకలు, క్రిమి కీటకాలున్నట్లుగా సోషల్ మీడియాలో వస్తున్న పలు ఘటనలపై స్పందిస్తూ ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రతిరోజు వ్యాపారం ముగిసిన తర్వాత వంటగది, డైనింగ్ ఏరియా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వారానికి ఒకసారి పెస్ట్ కంట్రోల్ చేయించాలని తెలియజేశారు. ఈగలు, ఎలుకలు, పురుగులు వంటశాలలో లేకుండా చూసుకోవాలని సూచించారు. తాగేందుకు, ఆహార పదార్థాల తయారీలో మంచినీటినే వాడాలన్నారు. వంటశాల ప్రదేశం నేల, గోడలు, పైకప్పులు శుభ్రంగా, హైజీనిక్‌గా ఉంచాలని తెలిపారు. నీరు నిల్వ లేకుండా డ్రెయినేజీ సదుపాయం సక్రమంగా ఉండేలా చూసుకోవాలన్నారు. కార్మికులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, చేతులకు గ్లౌజ్‌లు, తలకు, మూతికి మాస్క్‌లు ధరించాలన్నారు. వినియోగదారులు ఫిర్యాదులు చేసేందుకు హోటల్‌లో ప్రత్యేకంగా కంప్లైయింట్ బుక్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఆహార పదార్థాల విషయంలో వినియోగదారులకు ఇబ్బందుల ఎదురైతే నగరంలోని చంద్రమౌళినగర్‌లో ఉన్న ఫుడ్ కంట్రోల్ కార్యాలయానికి ఫిర్యాదు చేయవచ్చని వివరించారు.

విద్యతోనే ఉన్నతి



విద్యార్థిని అనితకు ప్రోత్సాహక నగదును అందజేస్తున్న సంఘ నాయకులు

నెల్లూరు(బృందావనం): విద్యతోనే సమాజంలో గౌరవం, గుర్తింపు, ఉన్నతి ఉంటుందని రెడ్ల ఐక్య వేదిక నెల్లూరు అధ్యక్షుడు నిర్మల నరసింహారెడ్డి తెలిపారు. బట్వాడిపాళెంలోని శాంతినగర్ నిర్మల సౌధలో రెడ్ల ఐక్యవేదిక సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీకేడబ్ల్యూ కళాశాలలో ఇంటర్‌లో టాపర్‌గా నిలిచిన విద్యార్థిని పిచ్చల అనిత (958/1000)కు ప్రోత్సాహకంగా నగదు బహుమతి అందజేశారు. అనంతరం నరసింహారెడ్డి మాట్లాడుతూ ఐక్య వేదిక కార్యవర్గ సభ్యురాలు కవితరెడ్డి, అధ్యాపకుడు సుబ్బారెడ్డి, వెందోటి సుబ్బారెడ్డి విద్యార్థినికి రూ.10 వేలను చెక్కు రూపంలో అందజేశారన్నారు. అలాగే డీకేడబ్ల్యూ కళాశాలలో మేడా హరినారాయణరెడ్డి 25, బొమ్మా సతీష్‌రెడ్డి 10, మోచర్ల సుధాకర్‌రెడ్డి 10, ఎద్దల రామచంద్రారెడ్డి ఐదు బల్లలకు అందించారన్నారు. అలాగే జూలై నెలలో జన్మదినం జరుపుకుంటున్న కృపాకర్‌రెడ్డి, మేడా హరినారాయణరెడ్డి, కల్లూరు రమణారెడ్డి, శ్యామల నరసింహారెడ్డి, అడ్వొకేట్ సుజనారెడ్డిలతో కేక్ కటింగ్ చేయించారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి గుండాల ప్రతాప్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడు కాటంరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు ధనుంజయరెడ్డి, ఉపాధ్యక్షుడు హైటెక్ రమణారెడ్డి, కమిటీ సభ్యులు బూదూరు మల్లికార్జునరెడ్డి, దేవళ్ల కృపాకర్‌రెడ్డి, కల్లూరు రమణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సుజాతారెడ్డి, రాజేశ్వరిరెడ్డి, సృజనారెడ్డి పాల్గొన్నారు.

వేద విద్యార్థులకు ప్రోత్సాహకాలు



నెల్లూరు(బృందావనం): నెల్లూరు మండల వేద పరిషత్ ఆధ్వర్యంలో 77వ వార్షిక సమావేశం పోలీస్ కాలనీలోని వేదపండితుడు అవ్వారి రామకృష్ణశర్మ నివాసంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపారాయణం చేశారు. వేద విద్యను అభ్యసించి ఉత్తీర్ణులైన విద్యార్థులకు జయపత్రికలు(సర్టిఫికెట్లు), ప్రోత్సాహక నగదును విష్ణుభొట్ల కృష్ణ, రావూరి మల్లికార్జున, ఎనమండ్ర నాగదేవిప్రసాద్, మాచవోలు భాస్కర్, రామశాస్త్రి, ప్రసాద్, శివకుమార్ అందజేసి సత్కరించారు.

కలెక్టరేట్ ఎదుట పెన్షనర్ల ధర్నా రేపు

నెల్లూరు(బృందావనం): ఆలిండియా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ ఫెడరేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ నిర్ణయం మేరకు ఈనెల 15న ఉదయం 10 గంటలకు కలెక్టర్ కార్యాలయం ఎదుట పెన్షనర్ల ధర్నాను నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్ఎం గౌస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సీహెచ్ రఘునాథ్ ఆదివారం తెలిపారు. తమ సమస్యల సాధన కోసం ధర్నా చేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఆగస్టు 31న సామూహిక నిమజ్జనోత్సవం

నెల్లూరు(బృందావనం): ట్రంకురోడ్డు గాంధీ బొమ్మ దగ్గర ఉన్న టీఏఎస్ కల్యాణ సదన్‌లో విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఆగస్టు 27వ తేదీ నుంచి ప్రారంభమయ్యే గణేష్ ఉత్సవాలు ఆగస్టు 31న పూర్తి చేసి సామూహిక నిమజ్జనోత్సవం నిర్వహించాలని ఉత్సవ సమితి పిలుపునిచ్చింది. తాత్కాలిక వినాయక మండపాల నిర్వహణపై ఈనెల 20న సమావేశం జరుగుతుందన్నారు. స్వర్ణాల చెరువులో గణేష్ ఘాట్ వద్ద నిమజ్జనోత్సవానికి తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిట్టి సత్యనాగేశ్వరరావు, పి.సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కార్యనిర్వాహక అధ్యక్షుడు వేలూరు మహేష్, శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్లు భువనేశ్వరిప్రసాద్, కప్పిర శ్రీనివాసులు, మండల ఈశ్వరయ్య, కోశాధికారి ఏవీఆర్ మోహన్‌రావు, కేవీ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

నేత్రపర్వం.. శ్రీనివాసుని కల్యాణం



నెల్లూరు(బృందావనం): శ్రవణా నక్షత్రం సందర్భంగా బాలాజీనగర్‌లోని సీతారామస్వామి మందిరంలో శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరుని కల్యాణోత్సవం ఆదివారం నేత్రపర్వంగా జరిగింది. వైఖానస ఆగమోక్తంగా అర్చకులు, వేదపండితులు తొలుత స్వామివారికి అభిషేకం, పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఉభయదేవేరులతో సర్వాలంకార శోభితంగా కొలువైన కల్యాణ వెంకటేశ్వరుని భక్తులు దర్శించుకుని ప్రణమిల్లి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఉభయకర్తలుగా బొమ్మిశెట్టి మురళీకృష్ణ– సునంద దంపతులు వ్యవహరించారు. మందిర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు తన్నీరు మస్తాన్‌రావు, సోమిశెట్టి వెంకటరత్నం, కోశాధికారి కె.శివప్రసాద్, అమరా మోహన్‌రావు తదితరులు పర్యవేక్షించారు.

ఆధునిక విధానాలతో మెరుగైన చికిత్స



సీఎంఈ శిక్షణా కార్యక్రమంలో డీఎంహెచ్ఓ సుజాత, పల్మనాలజిస్టులు

నెల్లూరు(అర్బన్): వైద్యరంగంలో వస్తున్న ఆధునిక పద్ధతులను నేర్చుకుని ఆచరించడం ద్వారా రోగులకు నాణ్యమైన, మెరుగైన చికిత్స అందించగలమని అపోలో ఆస్పత్రి సీనియర్ పల్మనాలజిస్ట్ డాక్టర్ శ్రావణిరెడ్డి తెలిపారు. అపోలో ఆస్పత్రి, జిల్లా పల్మనాలజీ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో దర్గామిట్టలోని ఓ హోటల్ సమావేశ మందిరంలో సీఎంఈ(కంటిన్యూ మెడికల్ ఎడ్యుకేషన్) పేరుతో శిక్షణా సదస్సును ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణి మాట్లాడుతూ ఊపిరితిత్తులు, శ్వాసకోశ వ్యవస్థ, ఇతర భాగాల వ్యాధుల నిర్ధారణ, చికిత్స వంటి విధానాల్లో ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. నెమ్ము, ఆయాసం, సీఓపీడీ, ఊపిరితిత్తులు మూసుకుపోవడం, టీబీ లాంటి పలు రకాల జబ్బులకు ఆధునిక వైద్యం ద్వారా తక్కువ ఖర్చు అవుతుందన్నారు. అనంతరం డీఎంహెచ్ఓ సుజాత మాట్లాడుతూ ఆధునిక వైద్యాన్ని పేదలకు తక్కువ ఖర్చుతోనే ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రులు అందించాలని కోరారు. కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్ఓ ఖాదర్‌వలీ, పల్మనాలజీ అసోసియేషన్ జిల్లా ప్రతినిధులు గౌరీనాథ్, పిట్టి మల్లికార్జున, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 280 మంది వైద్యులు, పీజీ విద్యార్థులు, అపోలో ఆస్పత్రి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్‌సతీష్, అపోలో పల్మనాలజిస్ట్ ఉమామహేష్, యూనిట్ హెడ్ బాలరాజు పాల్గొన్నారు.

వాకర్స్‌కు అవగాహన సదస్సు



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్వి హాస్పిటల్‌కు చెందిన రుమటాలజిస్ట్ కేవీ కిశోర్‌బాబు కీళ్లు, కండరాలు, ఎముకల వ్యాధులపై ఆదివారం అవగాహన కలిగించారు. వాకర్స్‌కు తలెత్తిన సందేహాలను నివృత్తిచేశారు. అనంతరం కిశోర్‌బాబును సన్మానించారు. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చింతల అమరేంద్ర, పొన్నం రవిచంద్ర, కోశాధికారి గోపీనాథ్, రాఘవేంద్రశెట్టి, నలుబోలు బలరామయ్యానాయుడు, డీవీ సుబ్బరాజు, ఎస్.రమేష్‌బాబు, చంద్రమౌళి, ఖలీల్‌బేగ్, సుబ్బరామిరెడ్డి, కేఎంకేరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతమే లక్ష్యం



వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): క్షేత్రస్థాయిలో వైఎస్సార్‌సీపీ బలోపేతమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని సిటీ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. నగరంలోని రామ్‌జీనగర్‌లో ఉన్న వైఎస్సార్‌సీపీ నగర నియోజకవర్గ కార్యాలయంలో నాలుగో డివిజన్ ఇన్‌చార్జి సందానిబాషా, కో–ఆర్డినేటర్ మధు ఆధ్వర్యంలో 100 కుటుంబాలు ఆదివారం పర్వతరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశాయి. డివిజన్ కమిటీల్లో మహిళలు, యువతకు ఇస్తున్న ప్రాధాన్యతను చూసి ప్రజలు చంద్రశేఖర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవడమే లక్ష్యంగా సాగాలన్నారు. ఈ దిశగా ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా పనిచేయాలన్నారు. ఇటీవల చంద్రశేఖర్‌రెడ్డికి రెడ్‌క్రాస్ గోల్డ్‌మెడల్ అవార్డు అందుకున్న సందర్భంగా మహిళా నేతలు, యువత అభినందనలు తెలిపారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



నెల్లూరు(బృందావనం): గురుపూర్ణిమ మహోత్సవాల సందర్భంగా పద్మావతి నగర్‌లోని సాయిదర్బార్ అద్దాల మందిరం ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన మెగా ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా మందిర మేనేజింగ్ ట్రస్టీ మధుసాయి మాట్లాడుతూ ఇక్కడి ద్వారకామాయిలో డాక్టర్ పీఎల్ రావు మోడరన్ ఐ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్ వైద్యబృందం సౌజన్యంతో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో 440 మందికి కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశామన్నారు. నేత్ర సమస్య ఉన్న 45 మందికి శస్త్ర చికిత్సలు ఉచితంగా చేయనున్నట్లు వివరించారు. వైద్యులు వినీల, హేమలత, సీఈఓ రామసుబ్బారావు, అద్దాల మందిర గౌరవ సలహాదారు పాబోలు రామసుబ్బయ్య పాల్గొన్నారు.







ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి సన్నిధిలో శాకంబరి అలంకారంలో ఉత్సవమూర్తులు

శాకంబరిగా ఇరుకళల పరమేశ్వరి

ఆషాడమాసాన్ని పురస్కరించుకుని సింహపురి గ్రామదేవత ఇరుకళల పరమేశ్వరి అమ్మవారు శాకంబరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తొలుత మూలవర్లకు శాస్త్రోక్తంగా అభిషేకం గావించారు. తదుపరి అమ్మవారిని శాకంబరిగా అలంకరించారు. విశేషాలంకారంలో కొలువైన మూలవర్లు, ఉత్సవమూర్తులను భక్తులు పెద్దసంఖ్యలో దర్శించుకున్నారు. సద్ది, పొంగళ్ల నివేదనతో పాటు చిన్నతీర్థం, పెద్దతీర్థం, సాత్వికబలి, కూష్మాండ బలులతో బోనాలు సమర్పించి ప్రణమిల్లారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. బాలాజీనగర్‌లోని రాజరాజేశ్వరి అమ్మవారి భక్తమండలికి చెందిన మహిళా భక్తులు లలితాసహస్రనామ పారాయణం చేశారు. కోటేశ్వరమ్మ బృందం ఆధ్వర్యంలో కోలాటాలు ప్రదర్శించారు. దేవస్థానం ఈఓ. గిరికృష్ణ పర్యవేక్షించారు.

– నెల్లూరు (బృందావనం)



అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు వస్తున్న భక్తులు



కాయగూరలతో శోభిల్లుతున్న ఆలయం



మహిళల కోలాట ప్రదర్శన

కారు డ్రైవర్ అదృశ్యం

నెల్లూరు సిటీ: కారు డ్రైవర్ అదృశ్యమైన ఘటనపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. నెల్లూరు రూరల్ పరిధిలోని యలమవారిదిన్నెలో కె.మోహన్‌చంద్ నివాసం ఉంటున్నారు. ఆయన కారు డ్రైవర్‌గా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఐదు రోజులుగా మోహన్‌చంద్ కనిపించడం లేదు. బాధిత కుటుంబసభ్యులు మోహన్‌చంద్ కోసం గాలిస్తున్నా జాడ తెలియరాలేదు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు ఆదివారం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

IN THE COURT OF THE I ADDL. SENIOR CIVIL JUDGE, NELLORE.
I.P. No. 12/2025
Kota Venkata Rama Rao-Petitioner
Vs
1. Cheedella Praveen Kumar
2. Thammana Raja Rao-Respondents

జనరల్ నోటీసు

పై నెంబరున పిటీషనరు 1వ రెస్పాండెంట్‌ను [illegible] 1వ రెస్పాండెంట్ 2వ రెస్పాండెంట్ [illegible] తేది 04-11-2024 డాక్యుమెంట్ నెం. 8576/2024 (SRO, Kovur) [illegible] పై తెలిపిన కోర్టులో I.P. No. 12/2025 ను దాఖలు చేసియున్నందున, సదరు I.Pపై ఎవ్వరికైనను అభ్యంతరాలు ఉన్న యెడల తే 17-07-2025 దిన ఉదయం 10-30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై తెలిపిన కోర్టులో హాజరై అభ్యంతరాలు తెలుపుకోవలసినదిగా [illegible] తెలియజేయడమైనది.

Sk. [illegible], B.Com., B.L.,
Sk. [illegible] B.A.L., B.L.,
పిటీషనరు తరపు అడ్వకేట్స్, నెల్లూరు.